# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 30 | మార్చి | 2024 | పేజీలు: 5




## భద్రాద్రి రామున్ని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ



4లో

# అడవి చాటున... అక్రమ వ్యాపారం







- ఇటుక బట్టీల మాటున కోట్లు దండుకుంటున్నారు..
- కాల్చే కట్టె కోసం అడవి పై కన్నేసారు..
- ఏజెన్సీ నిబంధనలు గాలికి వదిలేశారు..
- కూలీలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న వైనం..
- బాల్యంలోనే చితికి పోతున్న చిన్నారుల బ్రతుకులు..
- తుమ్మల చెరువు సాక్షిగా ఇటుక బట్టీల దందా

అడవే అడ్డాగా అక్రమ ఇటుక బట్టీల వ్యాపారం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోంది. సహజ సంపదలను దొడ్డి దారిన దోచుకుంటూ కోట్ల రూపాయల అక్రమ సంపదను వెనకేసుకుంటున్నారు. వచ్చిన లాభాలను అధికారులకు వాటాలు పంచుతూ వైట్ కలర్ కేటుగాళ్లలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సైతం వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు, అవినీతి అధికారుల ఆపన్న హస్తం ఉండడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు బట్టీలు ఆరు లారీలు అనే చందంగా విరాజిల్లుతోంది.

2 లో

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/అశ్వాపురం, ప్రజాజ్యోతి

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

- ఉమ్మడి జిల్లాలో విశ్వాసులతో కిక్కిరిసిన క్రైస్తవ మందిరాలు
- కళ్లకు కట్టినట్లుగా క్రీస్తు సిలువ మార్గం సన్నివేశాల ప్రదర్శనలు
- సిలువపై ప్రభువు పలికిన మాటల సందేశాలు స్మరించిన ఫాదర్లు
- దైవ మానవ ప్రేమను 'గుడ్ ఫ్రైడే' చాటుతుందంటూ బోధనలు



● లోపలి పేజీల్లో...

## చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే శిక్ష తప్పదు

రౌడీషీటర్ల కౌన్సెలింగ్‌లో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం, మార్చి 29, ప్రజాజ్యోతి:** చట్ట వ్యతిరేకంగా వ్యవహరించే వారికి కఠిన శిక్షలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కొత్తగూడెం వన్‌టౌన్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు శుక్రవారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షలు కఠినంగా అమలు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా రౌడీషీటర్లు ఏదైనా నేర కార్యకలాపాల్లో పాల్గొన్నా, వివాదాల్లో తలదూర్చినా, అల్లర్లు సృష్టించినా, ప్రేరేపించినా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీసులను ఆదేశించారు. వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి చాటున అక్రమ వ్యాపారం

ఇటుక బట్టీల మాటున కోట్లు దండుకుంటున్నారు..

కాల్చే కట్టె కోసం అడవి పై కన్నేసారు..

ఏజెన్సీ నిబంధనలు గాలికి వదిలేశారు..

కూలీలతో వెట్టి చాకిరీ చేయిస్తున్న వైనం..

బాల్యంలోనే చితికి పోతున్న చిన్నారుల బ్రతుకులు..

తుమ్మల చెరువు సాక్షిగా ఇటుక బట్టీల దందా



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/ అశ్వాపురం, మార్చి 29, ప్రజాజ్యోతి:** అడవే అడ్డాగా అక్రమ ఇటుక బట్టీల వ్యాపారం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోంది. సహజ సంపదలను దొడ్డి దారిన దోచుకుంటూ కోట్ల రూపాయల అక్రమ సంపదను వెనకేసుకుంటున్నారు. వచ్చిన లాభాలను అధికారులకు వాటాలు పంచుతూ వైట్ కలర్ కేటుగాళ్లలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సైతం వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు, అవినీతి అధికారుల ఆపన్న హస్తం ఉండడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు బట్టీలు ఆరు లారీలు అనే చందంగా విరాజిల్లుతోంది. ఏజెన్సీ ప్రాంతంలో ఇటుక బట్టీలు నిర్వహించేందుకు ఎటువంటి అనుమతులు ఉండవు. కానీ చట్టాలను తుంగలో తొక్కుతూ తుమ్మలచెరువు, సీతారాంపురం, బిజీ కొత్తూరు ప్రాంతాలను ఎంచుకొని వందల ఎకరాల్లో 50కి పైగా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ నిబంధనలు మాకు వర్తించవు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస కూలీలను తీసుకువచ్చి కనీస వసతులు ఏర్పాటు చేయకుండా పనులు చేయిస్తున్నారు. తుమ్మల చెరువు సాక్షిగా ఎందరో కార్మికుల బ్రతుకులు వెట్టిచాకిరి అనే కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయి. ఏడాదికి కోట్ల రూపాయల వ్యాపారం చేతులు మారుతున్న శ్రమిస్తున్న కూలీల బతుకుల్లో మాత్రం వెలుగులు నిండడం లేదు. వ్యాపారులంతా సిండికేట్ గా మారి శ్రామికుల జీవితాలను శాసిస్తున్నారు.



**కాల్చే కట్టెల కోసం అడవిని ధ్వంసం చేస్తున్నారు..**

ఇటుకలను కాల్చేందుకు కలప అవసరాల కోసం ఇప్పటికే వందల ఎకరాల అటవీ సంపదను కొల్లగొట్టారని సమాచారం. కొందరు అవినీతి అధికారులతో రహస్య ఒప్పందాలు చేసుకొని ఇటుక వ్యాపారం కోసం, వారి ఆర్థిక ప్రయోజనాల కోసం అడవిని మింగేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇలా కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యవహారం జరుగుతున్న ఏ ఒక్క అటవీ అధికారి కూడా చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటనేది అర్థం చేసుకోవచ్చు. ఎక్కువ శాతం గొందిగూడెం, అశ్వాపురం ప్రాంతాల నుండి నిత్యం ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ద్వారా వందల హెక్టార్ల అటవీ సంపద అక్రమార్కుల దోపిడీ చేస్తున్నప్పటికీ ఏనాడు వాటిని పట్టుకున్న పాపాన పోలేదు. ప్రతి ఏటా కోట్ల రూపాయల ఇటుక బట్టీల వ్యాపారం జరుగుతున్నప్పటికీ వాటికి కావలసిన ప్రధాన వనరు కలప అని తెలిసినప్పటికీ అదుపు చేయలేని పరిస్థితిలో అధికారులు ఉండడం విశేషం. అడవి సంరక్షించాల్సిన అధికారులు అవినీతికి అలవాటు పడడంతోనే ఈ తతంగం జరుగుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా అడవిని పరిరక్షించే విధంగా చర్యలు చేపడితే మానవాళి మనుగడకు అడవులను సంరక్షించాలని ప్రతి ఏడాది ప్రపంచ అటవీ దినోత్సవం నాడు చేసే నినాదాలు ప్రజలు నిజమని భావిస్తారు.

**ఇటుక బట్టీల్లోనే మగ్గుతున్న బాల్యం..**

పసిప్రాయల పై పనిభారం పెడుతున్నారు. అక్షరాలు రాయాల్సిన చిన్నారుల చేతులు రాళ్లు కొడుతున్నాయి. పాలుగారే వయసు ప్రమాదకర పరిస్థితుల్లో పరిశ్రమల్లో పనిచేస్తోంది. బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన బాల్యం బట్టీల్లో బండ చాకిరికి బలైపోతోంది. చదువు లేదు, ఆటలు లేవు, సరైన పోషకాహారం అందదు. పిల్లలు శ్రామిక యంత్రాలుగా మారిపోయిన సామాజిక దురవస్థ ఇక్కడి బట్టీల్లో ఉంది. వీరి విముక్తికి ప్రభుత్వాలు, సామాజిక సేవా కార్యకర్తలు చేస్తున్న కృషి గురించి పరీక్షార్థులు తెలుసుకోవాలి. అయితే ఇటుక బట్టీలు తనిఖీ చేసి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు, తల్లి తండ్రులతో పాటు వారి బాల్యం మట్టి లో కొట్టుకు పోతుంది. పిల్లలకి సరిఅయిన వసతులు లేకుండా కనీసం పది మంది పిల్లలకి ఒక మినీ పాఠశాల, సరిఅయిన భోజన సదుపాయం లేకుండా పోయింది. బయట రాష్ట్రాల నుండి వచ్చిన పిల్లలని గుర్తించి పిల్లలకి టేక్ హోమ్ రేషన్ ఇచ్చి వారికి విద్య సదుపాయం కల్పించ కుండా బాలల హక్కులను గాలికి వదిలేస్తున్నారు. బీజీ కొత్తూరు,సీతారాంపురం, సర్వాయిపాడు బంజర, గొందిగూడెం గ్రామాలలో బాల వికాస కేంద్రాలు లేవు.

---

# మూడు రోజులుగా మంచినీరు లేక అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు..

ముందస్తు ప్రణాళికా లేని మణుగూరు మున్సిపాలిటీ అధికారులు..

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచినీరు అందించాలి...

దుగ్యాల సుధాకర్ డిమాండ్..

**మణుగూరు రూరల్, మార్చి 29, ప్రజాజ్యోతి:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు మంచినీరు లేక గత మూడు రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన ఈ పరిస్థితి నెలకొందని దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు వెంటనే మంచినీరు అందించాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం ఎండాకాలం ప్రారంభం కాగానే నీటి ఎద్దడి ఈ విధంగా ఉంటుందని ముందే తెలిసినా, సంబంధిత మున్సిపల్ అధికారులు ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడం దురదృష్ట కరమన్నారు . గోదావరిలో మంచినీరు పాయ ఎండిపోతుందని , దీనివలన మంచినీళ్లు అందడం లేదని, తెలిసిన అధికారులు ముందస్తు చర్యలు చేపట్టలేదు అన్నారు. మూడు రోజులుగా మంచినీరు అందించే పరిస్థితి లేదని, ఓ వైపు ఎండల తీవ్రత పెరగడంతో, ప్రజలు మంచినీరు లేక అల్లాడుతున్నారని, మంచినీటి పన్ను కడుతున్నప్పటికీ నీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టింపులేదని, ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ గ్రామాల ప్రజలు దహార్తిని తీర్చి మంచినీరు అందించాలని ,భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా, చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు , కార్యవర్గ సభ్యులు తోట రమేష్, ఎస్వి నాయుడు, జక్కుల రాజబాబు ,రాయల భిక్షం ,కొత్తపల్లి సీతారాములు, కన్నెబోయిన ప్రసాద్, మంద కోటి, ఆదర్ల రాములు, రావుల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ

**- అగ్నిప్రమాదాలను అరికట్టడంలో టిఎస్ఎఫ్ఎండిసి విఫలం**
**- ఆదివాసీ జీవన విధానం**

*ములకలపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అటవీ అభివృద్ధి సంస్థ ఆదీనంలో ఉన్న సుమారు 62 వేల ఎకరాల ప్లాంటేషన్లలో ప్రతి యాడాది వేసవిలో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల నివారణలో ఆ సంస్థ పూర్తిగా విఫలం అయిందని. ఆదివాసీ జీవన విధానం ఆరోపించింది. శుక్రవారం కొత్తగూడెం జిల్లా కేంద్రం లో ఆ సంస్థ డివిజన్ మేనేజర్ చంద్ర మోహన్ కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, జర్నలిస్టు పి. క్రాంతి అనేక విషయాలను వారి దృష్టికి తీసుకు వెళ్ళారు. కర్రను సేకరించిన తరువాత వాటిని



తగలబెట్టడం జరుగుతుంది. ఎవరైనా కావాలని వీటికి నిప్పంటిస్తున్నారా..? లేక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక మీ సంస్థనే వాటిని తగలబెట్టిస్తున్నదా అనే అనుమానం ప్రజల్లో ఉందని అన్నారు. టీ ఎస్ ఎఫ్ డీ సీ కి ఆదాయం వచ్చే పనులపై ఉన్న శ్రద్ద పర్యావరణం, జీవ వైవిద్యం పట్ల ఉండటం లేదని అవేదన వ్యక్తం చేశారు. 48 సంవత్సరాలుగా అటవీ భూములు కారుచౌకగా లీజుకు తీసుకొని వ్యాపారం చేస్తున్న ఈ సంస్థ పంటతరువాత తగల బడుతున్న ప్లాంటేషన్ల నిర్వాహన కోసం ఇప్పటి వరకు ఏమి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మంటల మూలంగా వచ్చే పొగ ఆ ప్రాంతంలో కాలుష్యానికి కారణం అవుతుందని, ఆ ప్లాంటేషన్లలో నేలపై గూడ్లు చేసుకొని గుడ్లు పెట్టే పక్షుల సంతతి అంతరించి పోతుందని, నేల కలుగుల్లో ఉన్న చీమలు, పాములు, ఎలుకలు, అడవిలో ఉంటే ఉడతల సంతతి పూర్తిగా ఆ మంటల్లో తగలబడి పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. భూమిలో ఉండే సహజ సిద్దమైన పురుగులు, వానపాములు అగ్నికి ఆహుతై జీవవైవిద్యం దెబ్బ తింటుందని గుర్తుచేశారు. మొక్కలు నాటేందుకు, చెట్లను నరికేందుకు, దుక్కులు దున్నేందుకు టెండర్లు పిలిచే మీకు అగ్నిప్రమాదాల నివారణ కోసం కూడా టెండర్లు పిలిచి పర్యావరణ హితానికి దోహదపడాలన్న హితం లేకపోవడం బాధాకరం అన్నారు. దీన్ని బట్టి కేవలం ఆదాయం పై ఉన్న శ్రద్ద సమాజ హితంపై లేదన్నది అక్షరాల నిజమన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జీవన విధానం సభ్యులు సోయం బాబూరావు (చిన్నారి), తాటి రవి, మడివి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న మంత్రి పొంగులేటి వర్గీయులు

**- నిజమైన చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం కమ్యూనిస్టుల నైజం కాదు**
**- పొంగులేటి వర్గీయులు వామపక్షాలను విమర్శించడం మానుకోవాలి**
**- అతిక్రమించి భవన నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**వామపక్ష నేతల డిమాండ్**

*ములకలపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:*

మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు లలో కమ్యూనిస్టులను విమర్శించే స్థాయి మంత్రి శ్రీనివాస్ రెడ్డి అనుచరులకు లేదని, కమ్యూనిస్టులను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మి వేసినట్లే , సిపిఐ యం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్ సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పూటకో పార్టీ రోజుకో పార్టీ కండువా కప్పుకునే వాళ్ళు కమ్యూనిస్టులను విమర్శించడమంటే దెయ్యాల వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దవాచేశారు. సొంత స్థలాలు వదిలి ఆర్ అండ్ బి నిబంధనలను తుంగలోతొక్కి భవనాలు నిర్మిస్తూ స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధికి అడ్డుపడుతన్న వారెవరో మండల ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మండలంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి వేల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కమ్యూనిస్టు పార్టీల చరిత్ర ఘనమైనదని పేదల కు ఇళ్ల స్థలాలు సాధనలో





కమ్యూనిస్టుల పోరాటాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. ఈ పోరాటాలలో అనేక కమ్యూనిస్టు నాయకులపై కేసులు, జైలు జీవితాలు, నిర్బంధాలు ఎదుర్కోవడంలో తమ జీవితాలను ప్రజల కోసం త్యాగం చేసినటువంటి నాయకులు కమ్యూనిస్టు పార్టీలలో ఉన్నారని, చరిత్ర తెలియని కొంతమంది అవాకులు చవాకులు పేలుతున్నారని, రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయే నిజమైన చిరు వ్యాపారులు చాలా తక్కువ మంది ఉన్నారని ఈ విషయంపై బహిరంగ చర్చకు సైతం సిద్ధంగా ఉన్నామని, పేదలు ఎవరో చిరు వ్యాపారులు ఎవరో కలెక్టర్ గారి పర్యవేక్షణలో విచారణకు సిద్ధమా సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, అనుమెల సాయి, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అడవికి నిప్పు మానవాళి మనుగడకు ముప్పు

*గుండాల, మార్చి 29, ప్రజాజ్యోతి*

తునికి ఆకు పోలింగ్ పేరుతో అడవికి నిప్పండించడంతో అడివంతా కాలిపోతుంది. గుండాల మండలం అడవుల్లో అనేక చోట్ల అడివంతా ఆహుతి అవుతుంది. తునికాకు పోలింగ్ పేరుతో అడవిని నాశనం చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రధాన రహదారి వెంట నిప్పంటించడంతో అడవి కాలుకుంటూ చెట్లను కాలుస్తూ పోతుంది. తునికి ఆకు సమయంలో చెట్లను కొమ్మ నరకాల్సింది పోయి, అడవిలోని పండించడం సర్వసాధారణమై పోతుంది. ఒకవైపు అటవీ శాఖ చెట్లు నాటుతూ పోతున్నారు కానీ అడవికి నిప్పు పెట్టినప్పటికీ నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోకపోవడం విచారకం. కొమ్మ కొటాల్సింది పోయి అడవికి నిప్పందించడంతో అడవిలో తిరిగే అనేక రకాల జంతువులతో పాటు పాములు, చిన్నచిన్న జీవులు, మంటను తప్పించుకోవడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.





మంటల్లో అనేక జీవులు కాలి బూడిద అవుతున్నాయి. అడవిలో నివసించే జంతువులను రక్షించాల్సిన ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం తిరిగే ప్రధాన రోడ్డు వెంట మంటలు వ్యాపించి పొగ కమ్మి ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. గుండాల, ఇల్లెందు, పసర, మణుగూరు రహదారుల వెంట అడవికి నిప్పు పెట్టటం తో నిప్పంటుకొని అడవి కాలిపోయేది గాక ఆ దారి వెంట వెళ్లే బాటసారిలకు పొగ కళ్ళు మంటలు కనిపిస్తున్నా అడవికి నిప్పంటుకోవడంతో అడవి తల్లి అరణ్య రోదన ఎవరికి పట్టకపోవడం విచారకరం. అడవిలో నివసించే అనేక రకాల జీవులు బాధను అర్థం చేసుకొని ఈ మంటలను ఆర్పాలని వేడుకుంటున్నాయి.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని సుమాంజలి

*ములకలపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:*



జాతీయస్థాయిలో జరిగే 33 వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొనేందుకు స్థానిక సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాలలో చదువుతున్న కాచనపల్లికి చెందిన 9వ తరగతి విద్యార్థిని యనగంటి సుమాంజలి ఎపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సునీత తెలిపారు. ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 3 వ తేదీ వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరగబోయే 33వ సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనేందుకు సుమాంజలి ఎపికైనట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె జగదీశ్వర యాదవ్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, పిడి సుజాత, పిఈటి నాన్సీ, కబడ్డీ కోచ్ కనక మహాలక్ష్మి, ఉపాధ్యా యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు సుమాంజలి కి అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



*ములకలపల్లి, మార్చి 29, ప్రజాజ్యోతి:*

తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ పార్టీ సీనియర్ నాయకులు గంగిశెట్టి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ల చెన్నయ్య మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం ఢిల్లీ పుర వీధుల్లో అపహాస్యం కావడాన్ని తట్టుకోలేక సినీ వినీలాకాశంలో ధృవ తారగా వెలుగుచున్న నందమూరి తారక రామారావు గారు 1982 మార్చి 29 న తెలుగు దేశం పార్టీని స్థాపించి నేటికీ 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ సంవత్సరం లోకి అడుగు పెడుతుందన్నారు. మహిళలకు, ముఖ్యంగా బి.సి. సామాజిక వర్గాల వారికి రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దే అని గుర్తుచేశారు. తెలంగాణాలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి గడియలకు గండి కొట్టి పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేసిన మహానుభావుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిరియాల శంకర్రావు, పువ్వల(జ్యోతి) శ్రీనివాస్, వంజరపు ఉమేష్, చవ్వా ప్రసాద్,మలిసెట్టి సుధాకర్, నరుకుళ్ల రంగారావు పాల్గొన్నారు.

# న్యూ డెమోక్రసీ పై అక్రమ కుట్ర కేసును బేషరతుగా ఎత్తివేయాలి..



*మణుగూరు రూరల్, మార్చి 29, ప్రజాజ్యోతి:*

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై విధించిన పూసపల్లి కుట్ర అక్రమ కేసును బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ముద్రించిన ప్రచార పోస్టర్లను ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మణుగూరు ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై విధించిన పూసపల్లి కుట్ర అక్రమ కేసును ఎత్తి వేయాలని రాష్ట్రంలో ఉపా చట్టం కింద నమోదు చేసిన కేసులన్ని ఉపసంహరించుకోవాలని, ఎన్ ఐ ఏ దాడులు ఆపాలని ప్రజాస్వామిక పద్ధతిలోనే పాలన కొనసాగాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు కొడిమి రాధ, సభ్యులు ఆర్ లక్ష్మి, ఐఎఫ్ టీ యు నాయకులు సాధన పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామున్ని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చ్ 29, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ అయ్యర్, కమిషనర్ హనుమంతరావు భద్రాచలం పర్యటనకు శుక్రవారం విచ్చేశారు. వీరికి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రతిక్ జైన్, దేవస్థానం ఈవో రమాదేవి భద్రాచలంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో రమాదేవి , అర్చక స్వాములు సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన వీరికి ఘన స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద మరియు గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ తాయారమ్మ వారిని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలియజేసి పట్టు వస్త్రాలు , తీర్థప్రసాదాలు అందించారు. అంతకుముందు బ్రిడ్జి పాయింట్ పక్కన భక్తుల సౌకర్యార్థం నిర్మాణం చేపట్టే టూరిజంకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి భక్తులకు సరిపడేలా వసతి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించే విధంగా నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించారు. స్వామివారి కళ్యాణం తిలకించే విఐపి లకు భక్తులకు కలగజేసే ఏర్పాట్ల గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవస్థానంలోని లడ్డూల తయారీ కేంద్రం మరియు దేవస్థానం ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించి భక్తులకు అనుకూలంగా దర్శనం చేసుకునేలా రోప్ మరియు మ్యాటును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ సులోచన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి:**

లోక కరుణామయుడు ఏసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తుగా నిర్వహించే పండుగ గుడ్ ఫ్రైడే అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పాత పాల్వంచ రామానందతీర్థ కాలనీ లోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో కొత్వాల పాల్గొని క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. చర్చి పాస్టర్ అనిల్ బాబును కొత్వాల శాలువాతో సన్మానించారు. కొత్వాల మాట్లాడుతూ.. శాంతికి, సామరస్యానికి చిహ్నం అయిన జీసస్ బలిదానా దినాన్ని యావత్ ప్రపంచం గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి రక్ష అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుర్రం వెంకటేశ్వర్లు (జీ.వీ), తంబళ్ళ వెంకట నారాయణ, గడదేసి ప్రభాకర్, వాసుమల్ల సోమయ్య, గుర్రం జానయ్య, కాంగ్రెస్ పార్టీ ఎల్ డీ ఎం కన్వీనర్ బద్ది కిషోర్, నాయకులు కాపా శ్రీను, వజ్జల రాము, గండు భరత్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3 నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవాలు





**పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణ పరిధిలోని శ్రీనివాసకాలనీ శ్రీనివాసగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం (గుట్ట) నందు ఏప్రియల్ 03 నుండి ఏప్రియల్ 6వ తేది వరకు జరుగు వార్షిక కళ్యాణంలో భాగంగా ఏప్రియల్ 04న జరుగు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మంగళ వాయిద్యాలతో మామిడి తోర్నాపాకు సాక్షిగా ఆలయ ప్రధాన అర్చకులు తోలేటి నగేష్ శర్మ, అర్చకులు ఫణిరాజచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో పూజలు నిర్వహించి సంప్రదాయ బద్దంగా పాల్వంచ పట్టణంలోని సుమారు 800 నుండి 1000 మంది ముత్తైదువులతో పసుపుకొట్టి స్వామివారి కళ్యాణ తలంబ్రాలు కలిపారు. అదే విధంగా స్వామి కళ్యాణ విశేషాన్ని తెలుపు వీడియో టీజర్ ను సబ్బెళ్ళ గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భక్తసమాజ మండలి అధ్యక్షుడు ఆరుట్ల లక్ష్మణాచార్యులు, ప్రధాన కార్యదర్శి ధర్మపురి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి రామకృష్ణ గౌరవ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి తాటికొండ శ్రీలత, ఉపాధ్యక్షుడు పిట్టా లక్ష్మిరెడ్డి, సలహా మండలి సభ్యులు బండి వెంకటేశ్వరు, కంఠాల వెంకటేశ్వరరావు, సంక్రాంతి రవి, వేమూరి వేంకటేశ్వరరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, మిట్టపల్లి నర్సింహారావు, సిలుమోజు సురేంద్రచారి, కిలరు పురుషోత్తం, ప్రచార కార్యదర్శి జిన్నె రమేష్, సేవాదళ్ ఆర్గనైజర్ బండి రాంజీ అంబేద్కర్, కార్యదర్శులు గడ్డం వెంకట సుబ్బయ్య, గడ్డం వెంకటనారాయణ, చనుమోలు శ్రీనివాసరావు, భక్త సమాజ మండలి కార్యవర్గ సభ్యులు, మహిళా కమిటి సభ్యులు, సేవాదళ్ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్‌లకు ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి



**మణుగూరు, మార్చి 29, ప్రజాజ్యోతి:**

ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నూతన ఎస్ ఓ టూ జిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ గారికి వినతి పత్రం అందజేత ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నూతన ఎస్ ఓ టూ జిఎం గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్యామ్ సుందర్ గారికి వినతి పత్రం అందజేసారు, ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ మాట్లాడుతూ ఐ.ఎఫ్.టి.యు విజ్ఞప్తి మేరకు సింగరేణి వ్యాప్తంగా ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లకు ఉచితంగా ఖాకీ యూనిఫామ్ ఏర్పాటు చేయటం పట్ల సింగరేణి యాజమాన్యా నికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం, అన్నారు,అలాగే హర్షం కూడా వ్యక్తం చేస్తున్నామన్నారు, అలాగే మణుగూరులో కూడా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లకు ఖాకీ యూనిఫామ్ ఇచ్చే విషయంలో సదరు నూతన కాంట్రాక్టర్ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఖాకీ యూనిఫామ్ వలన ఇతర ఏరియాలలో రానీ ఇబ్బందులు మణుగూరులో ఎందుకు వస్తాయని కాంట్రాక్టర్ ఊహిస్తున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు, యూనిఫామ్ ఇప్పించడంలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, ఏరియా యాజమాన్యం తగు ఆ దేశాలు జారీచేస్తే సదరు కాంట్రాక్టర్ పాటించాల్సిందేనని ,దయచేసి ఏరియా ఎస్ ఓ టు జిఎం గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన మీరు చొరవ చూపి మణుగూరు ఏరియాలో కూడా ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఎలాంటి షరతులు లేకుండా కూడా ఖాకీ యూనిఫామ్ మరియు ఇతర వస్తువులు కూడా ఉచితంగా ఇచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, పి ఆంజనేయులు, డి వీరబాబు, వై ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ ఖమ్మం రాక

**- పార్లమెంట్ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




**పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి:**

ఈ నెల 31వ తేదీన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావే శానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, విశిష్ట అతిథిగా రాష్ట్ర కో–ఆర్డినేటర్ మాతాపురం బాలయ్య లు హాజరుకానున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జర గనున్న పార్లమెంట్ ఎన్నకల్లో బీఎస్పీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమా వేశంలో శ్రేణులకు దిశనిర్దేశం చేయనున్నారని, సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, అసెంబ్లీ కమిటీ సభ్యులు, మండల, పట్టణ కమిటీ నాయకులు, మహిళా నాయకులు, బహుజన కార్మిక విభాగం అన్ని శాఖల నాయకులు, బహుజన వాలంటరీ ఫోర్స్ సభ్యులు బీఎస్పీ కార్యకర్తలు, అభిమానులు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినకొండ రంజిత్, కొప్పుల వినయ్ కుమార్, గుడిమెట్ల లోకేష్, నన్ను, హరిక్రిష్ణ పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవో ఆదేశాలు బేఖాతరు చేస్తున్న సింగరేణి యాజమాన్యం

**- అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించడంలో ఆదివాసులకు మొండి చేయి**
**- ఉపాధి కల్పించాలని ఆదివాసి సేన మణుగూరు మండల కమిటీ డిమాండ్**

*మణుగూరు రూరల్, మార్చి 29, ప్రజాజ్యోతి*

ఇటీవల సింగరేణి ప్రవేట్ సెక్యూరిటీ గార్డ్ పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ వెలువడగా సింగరేణి భూ నిర్వాసితులకు ప్రభావిత ప్రాంతాల యువతకు అవకాశం కల్పించాల్సి ఉండగా, అవేమి పట్టించుకోకుండా సింగరేణి కాంటాక్ట్ తన ఇష్టానుసారంగా 10 మందిని వారం క్రితం విధుల్లోకి తీసుకొని సింగరేణి భూ నిర్వాసితులకు, సింగరేణి ప్రభావిత ప్రాంత యువతకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, వారిని ఏ విధంగా విధుల్లోకి తీసుకున్నారని ఆదివాసి సేన మణుగూరు మండల కమిటీ అధ్యక్షులు సోడే రవికుమార్ దొర ప్రశ్నించారు. సింగరేణి జీఎం వారిని తాత్కాలికంగా తీసుకున్నామని పొంతన లేని సమాధానం చెబుతున్నారని అన్నారు. సింగరేణిలో భూములు కోల్పోయిన



వారు, ప్రభావిత ప్రాంత ఆదివాసి యువత కు అవకాశం కల్పించాలని ఆదివాసి సేన మణుగూరు మండల కమిటీ తెలియజేయగా త్వరలోనే తీసుకుంటామని చెబుతున్నారే తప్ప స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. వీధుల్లోకి తీసుకున్న10 మంది భూ నిర్వాసితుల ప్రభావితం ప్రాంత యువత అని అడగగా ఎటువంటి సమాధానం చెప్పలేకపోతున్నరని తెలిపారు. ప్రభుత్వ అధికారుల, ప్రజా ప్రతినిధుల ముందు సింగరేణి భూ నిర్వాసితులకు ప్రభావిత ప్రాంత ప్రజలకు ఉపాధి, విద్య, వైద్యం, అందిస్తామని గొప్పలు చెబుతూ వారి అభివృద్ధికి సహకరిస్తామని చెప్తున్న సింగరేణి అధికారులు అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు ఎందుకు కల్పించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే భూ నిర్వాసితులకు, సింగరేణి ప్రభావతి ప్రాంత ఆదివాసి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**- సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు**






*పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి:*

టి వి వి పి ఆస్పత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 5 నెలలుగా జీతాలు లేక చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు జీతాలు సకాలంలో రాక కార్మికులు కుటుంబాల పోషణ ఎల్ల తీయలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు 1వ తేదీ జీతాలు చెల్లిస్తామని చెప్పి ఉన్నారని, ఆ హామీని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుండి నిరవేదిక సమ్మె రాష్ట్రవ్యాప్తంగా చేయబోతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంటెంట్ డాక్టర్ ముక్కెంటేశ్వరరావు కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో బి కే యం యు జిల్లా సహాయ కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీశంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నరపు వెంకటేశ్వర్లు, ఎస్ కె పాషా, రామకృష్ణ, కనకదుర్గా, అజయ్, నాగలక్ష్మి, పద్మ, స్వరూప, జ్యోతి, రము, దినేష్, గోపాల్, రామకృష్ణ, సుజాత, రుక్మిణీ, హుస్సేన్, సత్యవతి, హేమంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణ

*కొత్తగూడెం క్రైమ్, మార్చి 29, ప్రజాజ్యోతి:*


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా వంశీకృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు . గురువారం హైదరాబాదులోని గాంధీ భవన్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రం అందించారు . ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ తనపై ఎంతో నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను త్రికరణ శుద్ధితో పార్టీ ఆదేశాలను పాటిస్తూ , పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకొని పార్టీ పురోభివృద్ధికి , ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తానని , రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు . రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు జితేందర్ తనపై ఉంచిన



నమ్మకాన్ని వమ్ము చేయనని రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు . లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు , రాష్ట్ర మంత్రివర్గానికి , శ్రీమతి రేణుక చౌదరికి , జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , తుమ్మల నాగేశ్వరరావుకు , జిల్లా అధ్యక్షుడు పోడెం వీరయ్య కు , ఎమ్మెల్యే కోరం కనకయ్యకు , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు , తన నియామకానికి కృషిచేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కోదుమూరి దయాకర్ రావు కు , జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావుకు , జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరి కోటేశ్వరరావులి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు . వీరి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్యవైశ్య ప్రముఖులు , సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు .

# పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన కొత్వాల





*పాల్వంచ, మార్చి 29, ప్రజాజ్యోతి:*

పాల్వంచ పట్టణంలోని మంచికంటి నగర్, పాలకొయ్య తండా, పాత పాల్వంచ ప్రాంతాల్లో శుక్రవారం డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. మంచికంటి నగర్ లో మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వాతి రెడ్డి, చారి ల గృహాలలో దైవ కార్యక్రమాల్లో, పాత పాల్వంచలో గడదేసి వెంకట్ గృహంలో దైవ కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, శివారెడ్డి, బద్ది కిషోర్, బాలినేని నాగేశ్వరరావు, కాపా శ్రీను, వజ్జల రాము, పాబోలు నాగేశ్వరరావు, బెల్లం పద్మ, సుధాకర్, నాగిరెడ్డి, సోమా వెంకటరెడ్డి, ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు

**- విద్వేషాలు లేని సమాజ స్థాపనకు కృషి చేయాలి**
**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



*కొత్తగూడెం క్రైం, మార్చి 29, ప్రజాజ్యోతి:*

విశ్వమానవాళికి శాంతి మార్గం చూపిన యేసుక్రీస్తు ప్రపంచానికే ఆదర్శమని, అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా కోరారు. శుభ శుక్రవారాన్ని పురస్కరించుకొని పట్టణ, పరిసర మండలాల్లోని చర్చిలను సందర్శించి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్వేషాలు లేని సమాజ స్థాపనకు క్రైస్తవ మిషనరీలు, అనేక స్వచ్ఛంద సంంలు కృషి చేస్తున్నా యని వీరికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించిన సందర్భంగా జరుపుకునే శుభశుక్రవారం దినాన్ని క్రైస్తవ కుటుంబాలు ఘనంగా జరుపుకోవాలని, నేలపై రోజులపాటు సమాజహితంకోసం, యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ క్రైస్తవ సోదరులు ఉపవాసాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వి పూర్ణచందర్ రావు, పరమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.